# కన్నుమిన్ను

తాడేపల్లి భాగ్యలక్ష్మీ మాధవ్

*ఏయ్...నిన్నే...తలుపుతీయ్...చెవుల్లో...ఏమన్నా చెట్లు మొలిచాయా? వినపడటంలే...తలుపు...అరి...ఏమయిందే నీకు? దొంగ...ముం...డా...ఆగు...నీ...పని...చెబుతా! అం...ఇంత్థ నే...పా? గట్టిగా ఒక్క తన్ను తన్నాడు తలుపును...'రామారావు.''*

''రోజా ఏడికిదేం పోయేకాలమో? వెళ్ళేటప్పుడు...బాగానే...వెడతాడు. ఒచ్చేటప్పుడే ఇలా ఒళ్ళూపై తెలియకుండా తాగొస్తాడు. పాపం! ఎలా భరిస్తోందో? ఈయనను ఆ ఇల్లాలు? పన్నెత్తి ఒక్క మాట కూడా అనదు కదా. అదే తనయితేనా? మొగుడూ...కాదు...మొద్దులా కాదు...వాడిని చంపి తను చచ్చేది. ఎందుకొచ్చిన బ్రతుకా?

''ధన్...ధన్...ధన్.

ఉలిక్కిపడి ఈలోకంలోకి వచ్చింది ''నీరజ'' కిటికీలోంచి...తిరిగి రామారావు ఇంటివైపు చూసింది. అపుడే ఎవరో తలుపు తీశారు.


''అమ్మయ్య! బ్రతికాములా బాబూ! ఈరోజుకి...నెమ్మదిగా కిటికీ మూసి...పక్కమీద చేరింది నీరజ.

''ఏమయింది? నీరూ!...పక్కకు ఒత్తిగిలి భార్యనడుం మీద చేయివేసి దగ్గరకు లాక్కున్నాడు రవి.

''ఏం కాదు! పక్కింటి రామా....

''ఓ...అదా! రోజూ ఉండే భాగవతమేగా? హాయిగా పడుకో. మనకెందుకా...గోల...

''అది కాదండీ! పాపం' వాళ్ళ పెద్దమ్మాయి...ఉదయమే...



"అబ్బ! నీరూ! ఇంక ఆ గోల ఆపుతావా? లేదా? భార్యను మరింత దగ్గరకు లాక్కుని పెదవులతో పెదవులు మూశాడు. మరి మాట్లాడ నీయకుండా.

గుండెల్లో గువ్వ పిట్టలా ఒదిగినా...ఆమె మనసు మాత్రం ఆమె మాట వినటం లేదు. పదే...పదే...ఉదయం జరిగిన సంఘటననే నెమరు వేసుకుంటూాంది.

+++ ☆☆☆ ★★★ ☆☆☆

"అమ్మా"!

"చేటలో బియ్యం పోసుకుని ఏరుకుంటున్న "రాధ" ఉలిక్కిపడింది.

"అమ్మా" తిరిగి అదేపిలుపు...

"తలెత్తి గుమ్మంలోకి చూసింది.

"ఎదురుగా...గీత.

"కూతుర్ని చూడగానే...ఆతల్లి కళ్ళు క్షణకాలం మెరిశాయి. మరుక్షణమే చిత్రంగా బెదిరాయి.

"ఏందకమ్మా! అలా కంగారు పడుతున్నావు? వింతగా అడిగింది "గీత".

"అబ్బె...ఏంకాదు! ఏంకాదు...రామ్మా! లోపలకు రా...అమ్మమ్మ వాళ్ళు బాగున్నారా? ఇలా చెప్పాపెట్టకుండా ఎందుకొచ్చావు? ఓ ఉత్తరం ముక్కరాయచ్చుగా...ఏకధాటిగా మాట్లాడుతున్న తల్లిని విస్మయంగా చూస్తూాండి పోయింది గీత,

"ఆమె కేమీ అర్థం కాలేదు...

"నాన్న...ఆఫీసు కెళ్ళారామ్మా!

ఆ...అవునవును...పద...లోపలకు...కాళ్ళు కడుక్కో...నేను కాఫీ తెస్తాను.

"కంగారుగా వీధి తలుపు గడియవేస్తున్న తల్లి వింతధోరణికి "గీత" మతిపోతూాంది.

"మౌనంగా దొడ్లోకి వెళ్ళింది.

"ఒక్కసారి బరువుగా నిట్టూర్చింది రాధ.

+++ ☆☆☆ ★★★ ☆☆☆

అవునూ! ఉత్తరమన్నా రాయకుండా...ఇలా...ఒక్కదానివి వచ్చావేమమ్మా! కూతురికి అన్నం పెడుతూ అడిగింది రాధ.

"ఏమిటమ్మా! ఇందాకటినుంచీ చూస్తున్నాను అసలు నేను రావటం మీకిష్టంలేదా? చిన్నపుడే అమ్మమ్మ దగ్గర ఒదిలేసి...నీ బరువు తీర్చుకున్నావు?

అదేమంటే...చదువు...చదువు...చదువు ...ఎపుడన్నా నిన్నూ...తమ్ముడినీ...చూడటానికి వస్తే...ఇలా...ఏడుపు దిగమింగుకుంటూ...అంది గీత.

"దెబ్బతిన్న పక్షిలా విలవిల్లాడిపోయింది రాధ.

"గీతా? బాధతో రాధగొంతు బొంగురు పోయింది.

"చూడమ్మా! నీకు యుక్త వయసు వస్తూాంది. కష్టం..సుఖం...తెలుసుకునే ఈడునీది...అలాగే...చక్కగా చదువుకోవలసిన వయసు కూడా...అందుకే...నీకే బాధ తెలియకూడదనే నిన్ను...నిన్ను...మీ అమ్మమ్మ దగ్గరుంచాను. కానీ నాకు భారమై కాదమ్మా! మొగపిల్లవాడు వాడు. ఎలా బ్రతికినా పర్వలేదు. నువ్వే నువ్వే నమ్మా...

"అమ్మా! అసలు నువ్వెందుకు బాధ పడుతున్నావు? నేనెపుడొచ్చినా నాన్నని చూడనీయవు...చూసినా మాట్లాడనీయవు...ఇంక నేను అమ్మమ్మ దగ్గరకు వెళ్ళను. నీదగ్గరే అంటే మనమందరం కలిసి ఇక్కడే ఉందాం.

"గీతా" గట్టిగా అరిచింది రాధ.

ఉలిక్కిపడింది రాధ తల్లి రౌద్రరూపం చూచి.

"భోజనమయిందిగా...పద! బస్సెక్కిస్తాను కఠినంగా అంది రాధ.

"అమ్మా" తమ్ముడిని...వాడిని...కూడా చూడకుండా...

"వాడిపుడే రాడు. సాయంత్రం అవుతుంది శెలవులకు నేనే పంపుతాను.

"గీత" అలా బిక్కముఖం వేసుకుని క్షణం నిలుచుండిపోయింది.

"ఈసారి నేను కూడా వస్తానులే! తమ్ముడితో. పద! బస్సు టైమవుతోంది.

"నువ్వొద్దులే! నేను వెడతాను. చకచకా నడిచి వెడుతున్న గీతను నీళ్ళు నిండిన కళ్ళతో అలా చూస్తూాండి పోయింది రాధ.

+++ ☆☆☆ ★★★ ☆☆☆

కాకి ముక్కుకి దొండపండులా...ఉన్నారిద్దరూ...

రాధనూ, రామారావుని చూచిన అందరి నోటా అదేమాట.

ఎంత వినకూడదనుకున్నా రాధ చెవి చిల్లులు పడుతూానే ఉంది.

"మొదటి రాత్రి మొగుడిలోని మొగతనాన్నే కాదు మృగంలాంటి మొరటుతనాన్ని కూడా చవిచూసింది.


తొలిసారి అందమైన ఆడపిల్లను ప్రసవించింది. మురిసిపోయింది. పట్టుమని పదకొండు రోజులు కూడా కాని పచ్చి బాలింతరాల్ని పొల్త్రాగే, పసిగుడ్డుని పక్కకు లాగి రాక్షసంగా మొరటుగా మృగంలా ప్రవర్తించే ఆ నరమృగం బారినుంచి తన ముద్దుబిడ్డను తప్పించాలని ఆనాడే నిర్ణయించుకుంది. అందుకే...

"మొదటిసారిగా భర్తమీద ప్రేమ ఒలక బోస్తూ తమ రాసలీలకు ఆ పసిగుడ్డు అడ్డమనీ అందుకే ఆ బిడ్డను అడ్డాలనాడె పుట్టింట ఒదిలేస్తాననీ, భర్తను ఒప్పించి కృతకృత్యురాలైయింది.

అప్పటినుంచీ మాతృప్రేమను చంపుకుని తన బిడ్డ ఏనాడూ పాపిష్టి తండ్రికంట పడకూడదని ఏ తల్లీ కోరని చిత్రమైన కోరిక భగవంతుని ప్రతీరోజూ కోరుకునేది.

"తన ప్రమేయం లేకండానే రెండో బిడ్డను కని పెంచేందుకు ఆయుక్తమైన ఆమెని ఆ బిడ్డను కూడా అడ్డు తొలగించమని ప్రతి రోజూ త్రాగి గొడ్డును బాదినట్లు బాదినా ఈసారి మాత్రం తన మాతృప్రేమను జయించలేక మొండిగా ఆ బిడ్డను తనే సాకుతూాంది.

తల్లి ప్రేమతప్ప, ఏనాడూ తండ్రి ప్రేమ ఎరుగుని ఆ బిడ్డ కలలో కూడా తండ్రిని తలవడు. కానీ ప్రతిరోజూ తండ్రి చేసే ఘాతుక కృత్యాలను



కళ్ళారా చూస్తూ కడుపునిండా కసి పెంచుకుంటూ పెరుగుతూనే ఉన్నాడు. తల్లిచాటు బిడ్డగా.

అటువంటి తండ్రికంట గీత పడటం సుతరామూ ఇష్టంలేదు రాధకి.

అందునా

అపుడే వికసించే చిన్నారి లేత మొగ్గ ఏమాత్రం వేడితగిలినా విచ్చుకోకుండానే కమిలి రాలిపోతుంది.

కానీ ఎలా? ఎంతకాలం దాయగలదు? ఇంకా ఎన్నాళ్ళు తమను సాకినట్లుగా అముదుసరి తల్లితండ్రులు తన బిడ్డని సాకగలరు?

ఏమో... ఏమో.

ఆడది అంటేనే ఆటబొమ్మగా తలిచే ఆతండ్రి కంటపడి నిశితంగా పరిశీలింపబడితే ఆటబొమ్మగానే అమ్మివేయబడుతుందిగానీ అలిగా మాత్రం కాదు.

అదే...అదే..అలాంటి ఘోరం తమ బ్రతికుండగా జరుగకూడదు.

బంటూ! అక్కకంటే ముందుగా నువ్వెందుకు పుట్టలేదురా తొలిసారిగా తన కొడుకుని ఉన్నతంగా ఊహించుకుంటూ మనసులోనే తలచుకుంది.

ఏమో వాడు కూడా తండ్రిలా అయితే అమ్మో!...అపుడు ఒకరికి ఇద్దరు.

ఈ ఆలోచన రాగానే.

నిస్సత్తువగా అలా గుమ్మంలోనే చతికిలబడి కళ్ళుమూసుకుంది రాధ.

"అమ్మా" అంటున్న గీత ముఖమే ఆమె కళ్ళముందు తిరుగుతోంది.

సందు మలుపు తిరుగుతూనే ఒక్కసారి వెనక్కుతిరిగి చూసింది గీత.

తల్లి గుమ్మానికి ఆనుకుని కళ్ళుమూసుకుని కూర్చుంది.

అంతే . గిర్రున వెనక్కుతిరిగింది. ఏదో నిశ్చయించుకున్నదానిలా.

గబగబా...ఇంచుమించు పరుగెత్తి నీరజా వాళ్ళింట్లోకి వెళ్ళిపోయింది.

మొక్కల్లో గడ్డి తీస్తున్న నీరజ కంగారుపడింది గీతను చూచి.

"అంటీ "అంటూ కంగారుగా ముందరకొచ్చిన గీతను చూచి

"ఏం జరిగింది? గీతా? నువ్వెపుడొచ్చావు?" ఆశ్చర్యంగా అడిగింది నీరజ.

"ఇందాకే అంటీ! ఒక్కసారి లోపలకు రారా? మీకోమాట చెబుతాను. మళ్ళా అమ్మ చూస్తోంది."

"అంటే? నువొచ్చినట్లు మీ అమ్మగారికి తెలియదా?"మరింత తెల్లబోతూ అడిగింది నీరజ.



## అదో ప్రపంచం

ఎదుటి వారు అర్థం చేసుకోలేనంత నట జీవితం మనిషిని అసాధారణంగా తయారు చేస్తుంది. సాధారణ జీవితం నుండి దూరం చేస్తుంది. జీవితంలోని సహజమైన సంతోషాన్ని తెలుసుకోనీకుండా చేస్తుంది. నా సినీ జీవితంలోని ప్రతి క్షణాన్ని నేను ప్రేమిస్తానని చెబుతోంది ప్రముఖ నటి షర్మిలా టాగోర్.

"తెలుసాంటీ! ఒక్కసారి నామాటవిని మీరు లోపలకు రండి!" దీనంగా అడుగుతున్న గీతను చూస్తే నీరజకేదో అనుమానం వచ్చింది.

కొంపతీసి ఈ పిల్ల ఏదైనా అఘాయిత్యం...

ఈ ఆలోచన రాగానే గబగబా లోపలకొచ్చి తలుపు గడియపెట్టి గీతవంక చూసింది చెప్పమన్నట్లుగా.

మౌనంగా అలాగే నిలబడిపోయింది గీత.

"ఎందుకలా కంగారు పడుతున్నావు: నాకు చెప్పు పర్వాలేదు." లాలనగా అడిగిన నీరజ ఒళ్ళో తలదాచుకుంది బావురుమంటూ.

+ + + ☆☆☆ ★★★ ☆☆☆

గడపదాటబోయిన రామారావు తూలి కిందపడబోయాడు. గబుక్కున పట్టుకుందామె.

ఏయ్ ఎంతసేపూ తలుపు కొట్టేది? లోపల ఏంచేస్తున్నావే...దొంగ...లం...విసురుగా ఒక్కతోపు తోశాడు రామారావు.

దూరంగా పడిందామె. తల గది గుమ్మానికి తగిలి బొటబొటా రక్తం కార్చింది. అయినా...

తిరిగి అతనికి ఆసరాగా నిలబడి నెమ్మదిగా అతన్ని గదిలోకి తీసుకెళ్ళి మంచం మీద కూర్చోపెట్టింది. మౌనంగా వంటగదిలోకి వెళ్ళిపోయింది.

"ఎంత పొగరే నీకు? అడిగిందానికి జవాబు చెప్పకుండా...ఉండు నీపని చెబుతా ముద్దగా మాట్లాడుతూ పైకి లేవబోయి ధడాలున క్రిందపడ్డాడు తిరిగి.

. కంచంలో అన్నం కూరా తెచ్చి అతని ముందు పెట్టిందామె. కలుపుకోవటానికి కూడా చేతులు పట్టివ్వక ఇష్టమొచ్చినట్లుగా అతన్ని అటూ ఇటూ చిమ్ముతూ...

"ఏమిటే ఇది. ఇది కూరా? ఇది అన్నమా? అసలు మనుషులు తినేదేనా? ఏం నీ బాబుసొమ్మేమన్నా పెడుతున్నావా? జోడీమిందా? కానీ కట్నం లేకుండా నీ కన్నె చెర విడిపించానే.

నీకు...నీకు...విశ్వాసం ఉందా?

ఆమె నుంచీ ఒక్కమాట కూడా సమాధానం లేదు. తిట్లూ దీవనలతో భోజనం ముగించి నెమ్మదిగా పైకి లేచాడు రామారావు.

అపుడు గుర్తొచ్చింది. తను కనీసం కాళ్ళు కూడా కడుక్కోలేదనీ. ఒంటిమీద బట్టలు మార్చుకోలేదనీ.

బట్టలు మార్చుకోలేదని గుర్తించగానే మరేదో అవసరమనిపించింది. అలా తూలుతూనే లేచి మంచం కోడుమీదున్న లుంగీ తీసుకుని అలవాటుగా పాంటు తీసి మార్చుకోబయాడు.

ఆమె వెంటనే కళ్ళు రెండూ గట్టిగా మూసుకుంది.

"ఏమిటే? అలా నిలుచుండి పోయావు? కరెంటు లేదా? ఈ గుడ్డి దీపం వెలిగించావు." అప్పటికి తెలిసింది అది గుడ్డి దీపమనీ. అక్కడి వెలుగు ఆకారాలు మాత్రమే కనిపించే రేచీకటిలాటిదనీ.

"రావే! అలా తుమ్మమొద్దులా నిలుచున్నావే? రోజూ కొత్తేనా? ఎన్నిసార్లు చెప్పాలి? నాతో చెప్పించుకోవద్దనీ దాని విషయంలో బతిమాలటం దేనికీ నీకూ కావాలిగా రా అసహ్యంగా మాట్లాడుతూనే ఆమె బుజం మీద చేయి వేశాడు రామారావు.

ఒక్కసారి ఉలిక్కిపడిందామె. అసహ్యంతో జుగుప్సతో. అయినా మాట్లాడలేదు.

బుజం మీద చేయి పట్టు మరింత బిగిసింది. కానీ అతనిలో కూడా తెలియని సంచలనం ఏమిటో ఎప్పుడూ లేనిది బుజం మీద చెయ్యితీసి ఒక్కసారిగా లైటు దగ్గరగా వెళ్ళి స్విచ్ ఆన్ చేశాడు. పిండారబోసినట్లు ఒక్కసారిగా గదంతా వెలుగు.

గది మధ్యలో మంచం దగ్గర గీత...?

తన కూతురు? తన రక్తం!

అతని మత్తంతా క్షణంలో దిగిపోయింది.



## భాగ్యశ్రీ నటిస్తుంది!

'మైనే ప్యార్ కియా' హీరోయిన్ భాగ్యశ్రీని ఎన్ని ఆఫర్లొచ్చినా అంగీకరించలేదు. అయితే ఇటీవల ఆమె భర్త హిమాలయ్ తన భార్యకోరుకుంటున్న సినీ జీవితానికి అడ్డు తగలకూడదనే ఉద్దేశంతో భాగ్యశ్రీ మళ్ళీ నటిస్తుందని ప్రకటించాడు.

మెదడులోని నరాలు తెగిపోతాయేమో...నన్నంత బాధ. భూమి పాతాళంలోకి క్రుంగిపోతున్న అనుభూతి. కళ్ళల్లో జిల్లేడుపాలు పోసుకోవాలనే తపన, కోరిక. మగవాడైనందుకు తొలిసారిగా అసహ్యం. ఏం మాట్లాడాలి? ఎలా మాట్లాడాలి?

"ఆగిపోయారేం? నాన్నా? "శాంతంగా అంది గీత.

"నిర్ఘాంతపడి అలా మౌనంగా నిలుచుండిపోయాడు రామారావు.

గదిలో ఓ మూలకా రాధ ముడుచుకు కూర్చుంది. ఆమె ప్రక్కనే కొడుకు బంటూ బిక్కు బిక్కుమంటూ.

"అమ్మా!

......

"ఎందుకమ్మా! మాట్లాడవు? ఇపుడు కూడా నీకు మాటలు రావా? కాక ఇంకా నాన్నని సమర్ధించి తప్పుత్రోవ పట్టిస్తావా?"

"రాధా"! రోదనతో నిండిన గొంతులో వణుకు ఏమీ చేయలేని నిస్సహాయత.

అవును! నాన్న ఇలా అనటానికి కారణం ఎవరు? ఎవరు? నువ్వే.

"అవునమ్మా! కట్టుకున్న భార్యకీ, కన్నకూతురికీ కూడా తేడా తెలియకుండా చేశావు అయున్ని నువ్వే...

"అబ్బ! గీతా..." వినలేనట్లుగా రెండు చెవులూ మూసుకుంది రాధ.

"ఎందుకమ్మా! అంతబాధ? ఆయన చేసిన ప్రతి పనీ మహాపతివ్రతలా సమర్ధించవే! అపుడు లేదా ఈ బాధ?"

"కట్టుకున్న వాడు కసాయివాడులా ప్రవర్తిస్తూంటే దానికి నువ్వే బలయిపోతున్నానని తలచావే తప్ప నీతోపాటు మమ్మల్ని కూడా బలిచేశావని అర్థం చేసుకోలేకపోయావు."

"అమ్మ ఆలనా పాలనా తెలియకుండా అనాథలా పెంచావు. ఒక్కసారి కన్నతండ్రి కసాయితనాన్ని మాకు కూడా రుచిచూపిస్తే మేము కూడా రాటుతేలేవాళ్ళం కదమ్మా! ఎందుకు మమ్మల్నిలా ఎందుకూ పనికిరాని వాళ్ళగా చేశావు. ఏం చేద్దామని ఎంతకాలమిలా మమ్మల్ని నీ కళ్ళ చాటున పెంచగలవు? ఏదో ఒకరోజు ఇలా జరుగుతుందని నీకు తెలియదా? ఎందుకు ఎందుకు...ఎందుకు చేశావిలా..."

"నాన్నా"

అప్పటిదాకా నిస్త్రాణగా నిలుచున్న రామారావు ఉలిక్కిపడ్డాడు ఆపిలుపు విని.

ఎంత మధురంగా ఉంది.

ఎందుకిన్నాళ్ళూ ఈ పిలుపుకి ఈ బంధానికీ దూరం అయ్యాడు.

"నాన్నా" తిరిగి పిల్చింది గీత.

ఇక నిల్చోలేనన్నట్లుగా దభాలున క్రిందపడ్డాడు రెండు చేతుల్తో తలపట్టుకుని.

అతని మెదడు మొద్దుబారిపోయింది. పరిసరాల జ్ఞానం కూడా కోల్పోయేటట్లు ఉంది.

రాధ నెమ్మదిగా లేచి అతని దగ్గరకు వచ్చింది. ఏమండీ అంటూ.

బంటూ బెదురుగా అలా చూస్తూనే ఉన్నాడు.

గీత తల్లితండ్రులిద్దరినీ ఒక్కక్షణం చూసింది.

నెమ్మదిగా తమ్ముని దగ్గరకు వచ్చింది.

ఎంతో పెద్దదానిలా అతన్ని పొదివిపట్టుకుని రెండు చేతులతో దగ్గరకు తీసుకుంది.

"అక్కా!" అంటూ పసివానిలా అక్కగుండెల్లో ఒదిగిపోయాడు బంటూ.

గీత కళ్ళు అవిరామంగా వర్షిస్తూనే ఉన్నాయి.

"అమ్మా!"...

"ఇదంతా నాకెలా తెలిసిందనా? లేక వెళ్ళిపోయిన నేను తిరిగి ఎలా వచ్చాననా? ఏలోకానికైతే తెలియకుండా పరువుగా బ్రతుకాలనే కాంక్షతో మమ్మల్ని దూరంచేసుకున్నారో ఆ లోకానికంతా తెలుసు."

"ప్రతిరోజూ ఈ ఇంట్లో జరిగే భాగోతం ఈ చుట్టుపక్కలవాళ్ళందరికీ తెలుసు. నేను చాలా అదృష్టవంతురాల్ని. ప్రతిరోజూ ఆ నరకం చూడలేక బలైపోతున్న బంటూని చూస్తుంటే నాకు...నాకు...ఏడుపొస్తోంది. వాడిమీద జాలేస్తోంది. మీరంటే అసహ్యమేస్తోంది." ఇంకా మాట్లాడలేక తల పక్కకు తిప్పుకుంది గీత.

"గీతా!" బాధగా అంది రాధ.

"అవునమ్మా! ఇంతతెలిశాక ఇంక మీ సుఖాలకి అడ్డురాము, ఇంకా ఎన్నాళ్ళు మీరిలా ఉండదలచుకున్నారో మీ ఇష్టం. నాతోపాటు బంటూని కూడా తీసుకెడుతున్నాను. ఇంక రాము. ఇన్నాళ్ళూ నన్నెందుకు దూరం చేసుకున్నారో అర్థం కాలేదు. కానీ అలా దూరంగా ఉండి నేనెంత సుఖపడ్డానో ఇప్పుడు అర్థం అవుతోంది. పాపం అమ్మమ్మా వాళ్ళకి అబద్దం చెప్పి ఇలా వచ్చాను. తిరిగి నన్ను వెంటనే పంపటానికి నీ ప్రయత్నాలతో అసలు సంగతేమిటో తెలుసుకుందామని తిరిగి వెనక్కి వచ్చాను."

"పద బంటూ."

తమ్ముడి చేయి పట్టుకుని బయటకు వచ్చింది గీత.

అంతవరకూ ఆఇంట్లో ఏదైనా అఘాయిత్యం జరుగుతుందేమోనని బిక్కు బిక్కుమంటూ నిలుచున్న నీరజ గీతను చూసి బయటకు వచ్చింది. "గీతా" అంటూ.

"థాంక్స్...అంటీ! ఉదయం నుంచీ నన్ను రహస్యంగా కన్న బిడ్డలా దాచి నాకు ఎంతో సాయంచేశారు. మీ ఋణం ఈ జన్మకి తీర్చుకోలేను." రెండు చేతులెత్తి నమస్కరించింది గీత.

"ఛ...అదేమిటమ్మా! "ప్రేమగా గీత తలనిమిరింది నీరజ.

వెనక్కి తిరిగి చూసింది గీత.

తల్లి భుజం మీద చేయివేసుకుని నిలుచున్న తండ్రీ, ఆయసపడకుండా ఆసరాగా ఆయన నడుంపట్టుకుని నిలుచున్న తల్లి,వారి కళ్ళల్లో కనపడీ పడని పశ్చాత్తాపం.

తన ప్రవర్తనలో తల్లి తండ్రులను తాత్కాలికంగా బాధపెట్టినా భవిష్యత్తులో జీవితాంతం ఒకరికొకరు తోడై అసలైన భార్యాభర్తలా జీవించగలనీ తాము వారి ముద్దు బిడ్డలం కాగలమనీ గీతకి ముందే తెలుసు.

అందుకే తడబడని అడుగుల్తో దృఢంగా ముందుక సాగింది. తమ్ముడి చేయి పట్టుకుని.